క్లుప్తంగా

ఏపూరి సోమన్నకు సన్మానం



నాగర్‌కర్నూల్‌లో ఏపూరి సోమన్నకు ప్రశంసపత్రం అందజేస్తున్న ఎంపీ మల్లు రవి

తిరుమలగిరి : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో జైభీమ్ జాతర సందర్భంగా తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన ప్రముఖ గాయకుడు ఏపూరి సోమన్నను సోమవారం ఎంపీ మల్లు రవి ఘనంగా సన్మానించారు. సోమన్నకు రూ.లక్ష నగదు, ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లు రవి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఏపూరి సోమన్న పాటలు అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచాయని తెలిపారు.

సీపీఐ పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు



సూర్యాపేట : సూర్యాపేట పట్టణ సీపీఐ కార్యదర్శిగా పట్టణానికి చెందిన బూర వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఐ పట్టణ నాలుగో మహాసభలో తనతో కలిపి 22 మందిని కౌన్సిల్, 14 మందిని పట్టణ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

28న చెస్ పోటీలు

సూర్యాపేట : ఈ నెల 28న బుధవారం మైత్రి గ్లోబల్ ఆధ్వర్యంలో అండర్ 15, 11, 13, 9 బాల బాలికలకు చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు మైత్రి పాఠశాల ఫౌండర్ డైరెక్టర్ నరసింహ, ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. సోమవారం పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన బాల భవన్ సమ్మర్ క్యాంప్‌లో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ పోటీల్లో పాల్గొనే బాల, బాలికలు మంగళవారం సాయంత్రంలోపు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం 79812 87167 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅనూష, బాల భవన్ సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమ, అనిల్, సాయి, వీరు, పద్మ పాల్గొన్నారు.

సొడమ్మకు పూజలు



పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపీ బడుగుల

తుంగతుర్తి : మండల కేంద్రంలో సొడమ్మ జాతర సందర్భంగా సోమవారం అమ్మవారిని మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బడుగుల యశ్వంత్ యాదవ్, గుడిపూడి వెంకటేశ్వరరావు, యాదవ్ కమిటీ సభ్యులు లింగయ్య, ఉప్పుల నాగమల్లు, శ్రీశైలం, వెంకన్న పాల్గొన్నారు.

పోస్టర్లకే పరిమితం

అర్వపల్లి : ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన మేక్ ఇన్ ఇండియా లాంటి పథకాలు కేవలం పోస్టర్ల వరకే పరిమితమయ్యాయని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ బోయలపల్లి రేఖ విమర్శించారు. సోమవారం అడివెంలలో విలేకరులతో మాట్లాడారు. మోదీ అవలంబిస్తున్న విధానాలతో పెద్ద కంపెనీలకు లాభాలు వస్తున్నా.. చిన్న వ్యాపారాలు మూతపడుతున్నాయని చెప్పారు. మోదీ ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందుతుందని చెబుతున్నప్పటికీ, ఆ వృద్ధి ప్రజలందరికి సమానంగా లాభం చేకూర్చడం లేదన్నారు. మధ్య తరగతి ఎదుగుదల లేకపోవడం, నిరుద్యోగ సమస్య, జీతాలు పెరగకపోవడం ప్రధాన సమస్యగా మారాయని తెలిపారు. దేశానికి వృద్ధితోపాటు సమానత్వం కూడా అవసరమని పేర్కొన్నారు. సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇవ్వని పాలన పేదల భవిష్యత్‌ను మసకబారుస్తుందని చెప్పారు. ఆమె వెంట మాజీ సర్పంచ్ మడ్డి పద్మ, ఉప్పలయ్య, నాగరాజు, వెంకన్న, లతీఫ్, శేఖర్ తదితరులు ఉన్నారు.

డ్రగ్స్ వద్దు, ఆరోగ్యం ముద్దు



సొడమ్మ జాతరలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయుడు ప్రభాకర్

తుంగతుర్తి: నూతనకల్ మండలం గోరంట్ల గ్రామ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు ప్రభాకర్ సోమవారం తుంగతుర్తిలో జరిగే సొడమ్మ జాతరలో డ్రగ్స్ నిర్మూలనపై ప్రచారం నిర్వహించారు. మద్యం, డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు అంటూ మైకు ద్వారా ప్రచారం చేశారు. మద్యం, డ్రగ్స్ తీసుకోవడం జీవితాలను నాశనం చేసుకోవడమే అని అవగాహన కల్పించారు.

ప్రజలు భక్తిభావం అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి



అర్వపల్లి : గంగదేవమ్మ ఆలయం వద్ద యాదవ సంఘం, బీఆర్‌ఎస్ నాయకులతో జగదీష్‌రెడ్డి

అర్వపల్లి : ప్రజలు భక్తిభావం పెంపొందించుకొని ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. కొమ్మాల గ్రామంలో సోమవారం గంగదేవమ్మ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, మాజీ దేవాలయ చైర్మన్ బొడ్డు రామలింగయ్య, డాక్టర్ తాడూరి రామకోటి, గడ్డం వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

పలువురికి ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పరామర్శ

మాజీ ఎంపీపీ మన్నె రేణుక భర్త, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్ అనారోగ్యానికి గురికాగా సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కుంచమర్తికి వెళ్లి అతడిని పరామర్శించారు. అలాగే రిటైర్డు ఎంపీడీఓ పెరుమాళ్ల వెంకటయ్య సతీమణి, అడివెంల మాజీ సర్పంచ్ పెరుమాళ్ల పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి పద్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు రామలింగయ్య, నోముల లింగయ్య, చిర్రబోయిన వెంకన్న, గౌసుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజా చైతన్యంలో టీజేఎఫ్ పాత్ర కీలకం

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను చైతన్య పరచడంలో జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ పోస్టర్‌ను జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడానికి తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. జేతూనాయక్ తండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త సూనావత్ కిషన్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. దీంతో పార్టీ నుంచి మంజూరైన రూ.2లక్షల నగదును అతడి సతీమణి సుగుణమ్మకు సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ జీడి భిక్షం, ఉప్పల సైదులు, సురేందర్ నాయక్, విజయ్, చింతలపాటి మధు, బొడ్డు కిరణ్ పాల్గొన్నారు.

బడిబాటలో పాల్గొనాలని ఆహ్వానం



కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను ఆహ్వానిస్తున్న మాజీ సర్పంచ్ గట్టు నర్సింహారావు

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్, ది సొసైటీ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రైట్ టు ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు గట్టు నర్సింహారావు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరితే వారికి కలిగే ప్రయోజనాల గురించి గ్రామస్తులకు, తల్లిదండ్రులకు వివరించి, ప్రభుత్వ ఉపాధ్యాయులను ఉత్తేజ పరిచేందుకు ఫణిగిరికి రావాలంటూ కలెక్టర్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి తన రోజువారి షెడ్యూల్‌లో చేర్చాలని తన వ్యక్తిగత సహాయకుడిని ఆదేశించినట్లు తెలిపారు.

జూనియర్ సివిల్ జడ్జి సుష్మాకు సన్మానం



జూనియర్ సివిల్ జడ్జి ధరావతు సుష్మాకు సన్మానం చేస్తున్న నాయకులు

చివ్వెంల : మండల పరిధిలోని రాజుతండాకు చెందిన ధరావతు సుష్మా ఇటీవల జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైంది. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణానికి చెందిన పలువురు నాయకులు సోమవారం ఆమెను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి, ప్రముఖ వైద్యుడు వూర రామ్మూర్తి, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీఉల్లా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఐతగాని రాంబాబు గౌడ్, యడ్ల వీరమల్లు, తండు శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, పిల్లల రమేష్ నాయుడు, ఫరూక్, అంగడి ఉపేందర్, సోమయ్య, కరుణాకర్ రెడ్డి, ధర్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అండర్‌పాస్‌లు లేక ప్రమాదకరంగా..



జాజిరెడ్డిగూడెం వద్ద అండర్‌పాస్ నిర్మించాల్సిన ప్రదేశం



కొత్తగూడెం వెళ్లే దారి వద్ద..

- 365 హైవేపై జాజిరెడ్డిగూడెం, కొత్తగూడెం వెళ్లే ప్రదేశాల్లో ప్రమాదాలు
- అండర్‌పాస్‌లు నిర్మించాలని కోరుతున్న ప్రయాణికులు

అర్వపల్లి : నకిరేకల్–తానంచర్ల 365 జాతీయ రహదారిపై జాజిరెడ్డిగూడెం మండలంలో జాజిరెడ్డిగూడెం, కొత్తగూడెం వద్ద అండర్‌పాస్‌ల నిర్మాణం వెంటనే చేపట్టాల్సి ఉంది. కానీ ఈ రెండు చోట్ల అండర్‌పాస్‌లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ హైవేపై జాజిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే మలుపు వద్ద అండర్‌పాస్ లేక గ్రామస్తులు రోడ్డు దాటడానికి జంకుతున్నారు. అలాగే జాజిరెడ్డిగూడెం నుంచి కొత్తగూడెం వెళ్లే దారి వద్ద అండర్‌పాస్ లేక పశువులు నిత్యం ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ప్రదేశంలో సుమారు 50కి పైగానే మూగజీవాలు మృత్యువాత పడ్డాయి. కాగా అండర్‌పాస్‌ల మంజూరుకు ప్రతిపాదనలు పంపామని, ఈ సంవత్సరం చివరి వరకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని జాతీయ రహదారి డీఈఈ బాలునాయక్ తెలిపారు.

అండర్‌పాస్‌లు నిర్మించాలి



365 హైవేపై జాజిరెడ్డిగూడెం గ్రామానికి వెళ్లే దారి వద్ద, కొత్తగూడెం వెళ్లే చోట అండర్‌పాస్‌లు వెంటనే నిర్మించాలి. జాజిరెడ్డిగూడెం గ్రామం వద్ద హైవే నుంచి గ్రామానికి వెళ్లే ప్రదేశంలో ప్రమాదాలు జరుగుతున్నాయి.

– నిమ్మల రాజు, జాజిరెడ్డిగూడెం

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురికి జైలు

సూర్యాపేటటౌన్ : మద్యం మత్తులో వాహనాలు నడిపి పట్టుబడిన ఆరుగురికి జైలు శిక్ష విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సోమవారం తెలిపారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం వాహనాల తనిఖీలు చేపట్టగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ 18 మంది పట్టుబడ్డారు. వారిని సోమవారం కోర్టులో హాజరుపరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బీవీ రమణ ఇద్దరికి రెండు రోజులు, మరో నలుగురికి ఒక్క రోజు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.2వేల జరిమానా, మిగతా 12 మందికి కలిపి రూ.16,500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు. అందరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని అన్నారు.

ప్రశిక్షణకు తరలిన నాయకులు

సూర్యాపేట : కార్యకర్తలకు మంగళవారం నుంచి బుధవారం వరకు రెండు రోజుల ప్రశిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి తెలిపారు. ప్రశిక్షణకు సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్ బయలు దేరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బెల్లంకొండ రామమూర్తి, యామా రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కేసులు

తిరుమలగిరి : ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మినట్లు తమ దృష్టికి వచ్చినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎరువుల, విత్తనాల దుకాణాలను తనిఖీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ట్రైనీ ఎస్ఐ తేజశ్రీ పాల్గొన్నారు.

గంగదేవమ్మ ఉత్సవాలు



గంగదేవమ్మ వేడుకల్లో పాల్గొన్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి, తదితరులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాలలో గంగదేవమ్మ ఉత్సవాలు సోమవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డిలు వేర్వేరుగా తమ అనుచరులతో ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

కేంద్ర ప్రభుత్వం నరమేధాన్ని ఆపాలి



సమావేశంలో పాల్గొన్న వామపక్ష నాయకులు

సూర్యాపేట అర్బన్ : ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన 27 మంది మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు అప్పగించాలని, వెంటనే నరమేధాన్ని ఆపాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్‌కౌంటర్ చేయడాన్ని వామపక్ష, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ ఎల్.భద్రయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కునుకుంట్ల సైదులు, సామాజిక అధ్యయన వేదిక కో కన్వీనర్ రేపాక లింగయ్య, బహుజన మహాసభ రాష్ట్ర కమిటీ సభ్యుడు నారబోయిన వెంకట్‌యాదవ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, డీటీఎఫ్ జిల్లా నాయకులు యోగానంద చారి, నాయకులు మందడి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర ధరల పెంపుతో పేదలపై భారం



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

మద్దిరాల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువులపై అధిక ధరను పెంచి సామన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం ముకుందాపురం గ్రామంలో ఆకుల లింగయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మద్దిరాల, నూతనకల్ మండలాల స్థాయి సీపీఐ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో, మతోన్మాద శక్తులను ప్రేరేపిస్తూ రాజకీయ లబ్ధి పొందుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదామని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు యల్లంల యాదగిరి, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ మూరగుండ్ల లక్ష్మయ్య, మండల కార్యదర్శులు తొట్ల ప్రభాకర్, ఆకుల లింగయ్య, బండి నర్సయ్య, భాస్కర్, మీసాల శ్రీను, నారయ్య, యాట గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని వినతి



తుంగతుర్తిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

తుంగతుర్తి : కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ఇళ్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందించి మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని సిబిల్ స్కోర్‌తో సంబంధం లేకుండా అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల నాయకులు గుడిపాటి వీరయ్య, గునగంటి యాదగిరి, బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, కొండగడుపుల వెంకటేష్, కొల్లూరి మహేందర్, పులుసు ఉప్పలయ్య, అకారపు భాస్కర్, లాకావత్ దశరథ, గోపగాని వెంకన్న, ప్రసాద్, కొండగడుపుల నాగయ్య, షేక్ జానీ, సింహాద్రి, బెడద రాములు, పూన్య నాయక్, వీరన్న నాయక్, యాకో నాయక్, సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



సూర్యాపేటటౌన్ : ప్రచార జాతలో మాట్లాడుతున్న అలుగుబెల్లి నర్సిరెడ్డి



నాగారం : ఈటూరులో బడిబాటలో పాల్గొన్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

సూర్యాపేటటౌన్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత సోమవారం సూర్యాపేటకు చేరుకున్న సందర్భంగా స్థానిక వాణిజ్యభవన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేపీ.మంగ, జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి, దండ భాస్కర్ రెడ్డి, గోపాల కిషన్, ఎస్.సోమయ్య, యాకయ్య, అరుణ భారతి, బి.ఆడం, చిలక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నాగారం : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ అన్నారు. సోమవారం ఈటూరు జెడ్పీహెచ్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే మండల వ్యాప్తంగా ఆయా పాఠశాలల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్ఞానేశ్వరాచారి, వెంకటేశ్వర్ రెడ్డి, విష్ణుమూర్తి, హెచ్‌ఎంలు రాందాస్‌నాయక్, రమేష్, ఉపాధ్యాయులు మహేష్, మధుబాబు, నాగు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, ఉమాదేవి, వీణ, రమేష్, మక్సూద్, మల్లయ్య, యాకయ్య, నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, రాంరెడ్డి, యాట భాస్కర్, కడారి సోమయ్య, శోభారాణి, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజలు సహకరించాలని అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు ఎం. విజయలక్ష్మి, మంగలపల్లి యాకలక్ష్మి అన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించి బడిబాట ప్రచారం జరిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రేణుక, బి.స్వరూపారాణి, ఎన్. శైలజ, జిల్లా నవనీత, దాసరి సునంద, స్థానికులు పాల్గొన్నారు.

రాత్రి వేళల్లో అక్రమంగా చెరువు మట్టి తరలింపు



ట్రాక్టర్‌లోకి నింపుతున్న చెరువు మట్టి

చివ్వెంల : అధికారుల నిర్లక్ష్యం వ్యాపారుల పాలిట వరంగా మారింది. మండల కేంద్రంలోని ఊర చెరువు నుంచి సోమవారం రాత్రి కొంతమంది వ్యాపారులు తమ లాభార్జన కోసం అక్రమంగా జేసీబీలు, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.2 వేలు వసూలు చేస్తూ అక్రమంగా అర్జిస్తున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వ్యాపారుల చర్యల వల్ల చెరువులో గుంతలు ఏర్పడి మనుషుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టి తరలిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

చివ్వెంల : జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవాం మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార బ్యాంకులో రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. మండలానికి 40 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు వచ్చాయని, ప్రభుత్వ సబ్సిడీ కింద 50 శాతం రాయితీ పోను 30 కేజీల బస్తాకు రూ.2,137 చెల్లించి తీసుకువెళ్లాలని సూచించారు. అవసరమైన రైతులు ఏఈఓలను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాస్, ఏఈఓలు ప్రియాంక, శైలజ, మానస, వెంకట్ రెడ్డి, సిబ్బంది మహేందర్, రామక్రిష్ణ పాల్గొన్నారు.

ఇరవై ఏళ్ల తర్వాత ఒకే వేదిక పైకి..



సమ్మేళనంలో పాల్గొన్న నాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

అర్వపల్లి : అర్వపల్లిలోని చైతన్యభారతి హైస్కూల్‌కు చెందిన 2004–2005 విద్యా సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం స్థానిక శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. 20ఏళ్ల తరువాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులు ఒకిరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.మహేశ్వర్, మాజీ జెడ్పీటీసీ, ఉపాధ్యాయుడు దావుల వీరప్రసాద్‌యాదవ్, ఉపాధ్యాయులు భద్రయ్య, దయాకర్, చంద్రశేఖర్, బి.శ్రీనివాస్, రవిచంద్, రవీందర్, శ్రీను, అంజయ్య, అయోధ్య, విద్యార్థులు మాద వేణు, చింతల లింగయ్య, గండమళ్ల యల్లయ్య, పి.శేఖర్‌రెడ్డి, వినయ్, షాజహాన్, తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనంలో బహుమతి

తుంగతుర్తి : సూర్యాపేటలో జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్థాయి కవి సమ్మేళనంలో తుంగతుర్తికి చెందిన జ్యోతిష్య పండితుడు డాక్టర్ ఎర్ర హరి కిషన్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి సూర్యాపేటలో హరికిషన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపల్లి రవీందర్ రావు, సుధాకర్ గ్రూప్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మీలా సహదేవ్, మనం వికాస వేదిక అధ్యక్షుడు పెద్దిరెడ్డి గణేష్, సాహితీవేత్తలు పోరెడ్డి రంగయ్య, డాక్టర్ కృష్ణ కౌండిన్య, వేముల వెంకటేశ్వర్లు, సాగర్ల సత్తయ్య, గోడిశల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో పారిశుద్ధ్య పనులు

సాక్షి ఎఫెక్ట్..

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం అనే శీర్షికన సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిధిలోని లింగాల గ్రామంలో రోడ్డుపై నిలిచిన మురుగునీరు, మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తచెదారాన్ని తొలగించడంతోపాటు బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పారిశుద్ధ్య పనులను ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు పరిశీలించారు. సాక్షి కథనానికి స్పందించి అధికారులు పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం పట్ల పలుగ్రామాలకు చెందిన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



మురుగు కాల్వలు శుభ్రం చేయిస్తున్న ఎంపీడీఓ